https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
బుధవారం / ఏప్రిల్ 26/ 2023
https://vijayamdaily.com



# దమ్ముంటే నాపై పోటీ చేయ్

మిగతా 2లో..



- నువ్వు గెలిస్తే రాజకీయ సన్యాసం చేస్తా
- మళ్లీ గెలుపు నాదే.. కాంగ్రెసోళ్లకు ఆపే దమ్ముందా..?
- రేణుకది పబ్బులు..క్లబ్బులు..కేసులు
- ప్రజలకు సేవ చేసే మహత్తరమైన సేవగుణం మాది
- నీకు నాకు పోలికనా..? సిగ్గుచేటు
- రేణుక చౌదరి వలసపక్షి.. ఎన్నికలప్పుడు మాత్రమే వస్తుంటాయి
- కాంగ్రెస్ పై, రేణుక చౌదరిపై మండిపడిన రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్

(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)
రేణుక చౌదరి దమ్ముంటే నాపై పోటీ చేసి గెలువు.. డొంక తిరుగుళ్లు వద్దు.. నేరుగా సవాల్ చేస్తున్నా.. నాపై ఎవరినో పోటీ చేసేందుకు ప్రయత్నం చేయడం కాదు.. దమ్ముంటే నువ్వు నాపై పోటీ చేసి గెలువు.. నేను రాజకీయ సన్యాసం చేస్తా అంటూమాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి సవాల్ విసిరారు. ఖమ్మం నగరంలోని బీఆర్ఎస్ ప్రతినిధుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాంగ్రెస్ నేతలపై, మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరిపై మండిపడ్డారు. సీఎం గా కెసీఆర్ ను హ్యాట్రిక్ కొట్టాల్సిన అవసరం ఉందని, అందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎవరు హ్యాట్రిక్ విజయాన్ని కొట్టలేదు సీఎంగా కెసిఆర్ హ్యాట్రిక్ కొట్టి చరిత్ర తిరగ రాయాలని కోరారు. జాతీయ పార్టీలకు నన్ను వ్యక్తిగతంగా దూషించడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. 9 ఏళ్ల పాలనలో ఏ ఒక్క ఆరోపణ లేకుండా పని చేసిన నన్ను వ్యక్తిగతంగా దూషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఒక ఆమె మాట్లాడుతుంది ఆమె రేణుకా చౌదరి,



# కలిసి పనిచేద్దాం.. మళ్లీ గెలుద్దాం..

## హ్యాట్రిక్ సాధించడమే ఏకైక లక్ష్యం

- సమన్వయంతో ముందుకు సాగుదాం..
- ఊరూరా అభివృద్ధి.. గడపగడపకూ సంక్షేమం
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో శ్రేణులకు పిలుపునిచ్చిన మంత్రి పువ్వాడ

మిగతా 2లో..

(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)
రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అజేయ విజయాన్ని సొంతం చేసుకొని మూడోసారి సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావటాన్ని ఏ శక్తి ఆపలేదని, అందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయాన్ని సాధించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు.



# చీమలపాడు ఘటన బాధితులను అదుకుంటాం

- ఆ ఘటన నన్ను దురదృష్టకరం
- రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- చీమలపాడు ఘటనలో మృతి చెందిన వారి కుటుంబానికి రూ.10 లక్షల చెక్కును పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ
- బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన మంత్రి పువ్వాడ.
- నలుగురు మృతులకు రూ.40 లక్షలు, ఐదుగురు తీవ్రంగా గాయపడ్డవారిని రూ.10 లక్షలు పంపిణీ.
- జిల్లా కలెక్టరేట్ నందు ఆయా చెక్కులను అందజేసిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే..

మిగతా 2లో..

# కాంగ్రెస్‌ని విమర్శించడం సిగ్గు చేటు

- అభివృద్ధి ఏది అని అడిగితే విమర్శల
- ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కాంగ్రెస్ కృషి
- విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలి
- నిరుద్యోగ నిరసన ర్యాలీ విజవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

మిగతా 6లో..



# రేణుకచౌదరి దమ్ముంటే నాపై పోటీ చేయ్



**మొదటి పేజీ తరువాయి..**

ఆమెను నేను వ్యక్తిగతంగా దుషించగలను కానీ మాకు సంస్కారం ఉంది అంటూ తెలిపారు. నాకు మా నాన్న నన్ను చాలా సంస్కతి, సంప్రదాయాలను చూపిస్తూ పెంచారని, పేదలకు, ప్రజలకు సేవ చేయాలని నేర్పించారని అన్నారు. అలాంటి వాతావరణంలో నేను పెరిగాను, నా పిల్లలను పెంచానని అన్నారు. కానీ రేణుకచౌదరి, ఆమె పిల్లలు ఎలా పెరిగారో తెలుసా..? అని ప్రశ్నించారు. మీ సంస్కృతి పబ్ లు, గబ్బులు గిరిజన బిడ్డల దగ్గర డబ్బు దొబ్బడం, వాళ్ల చావులపై రాజకీయాలు చేయడం, ఆ కుటుంబాలను రోడ్డున పడేయడం. ఇదే మీ చరిత్ర అని అన్నారు. 2009 తరువాత నుంచి ఖమ్మం జిల్లాలో ఎక్కడైనా గెలిచావా..? 1.75లక్షల ఓట్లతో భారీ అవమానంగా ఓడిపోయావని, ఇంకా బుద్ధి రావడం లేదన్నారు. మీరు కేంద్రమంత్రిగా ఉన్నా కానీ ఏ ఒక్క అభివృద్ధి చేశారా..? ఇరాడేషన్ ప్లాంట్ విషయంలో రూ. 6 కోట్లు కొల్లగొట్టిన ఘనత మీది కదా..? అని ప్రశ్నించారు. మీ పాలనలో ప్రజలు బిందెలు పట్టుకుని రోడ్లపై తిరిగారని, మీ పాలనలో ఎండాకాలంలో 6,7 గంటలు కరెంట్ కోత ఉండేదని అన్నారు. అభివృద్ధి విషయంలో మీకు చేతకాదు కానీ వ్యక్తిగతంగా దూషించడం చేతనవుతుందా.? అని ప్రశ్నించారు. మాకు ఇచ్చుడే తప్పితే తీసుకోవడం చేత కాదని, శాంతి భద్రతల విషయంలో ఖమ్మం జిల్లా ముందుందన్నారు. మీరు తూలనాడిన ప్రతి మాటకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం వస్తుందని, రేణుకా చౌదరి కి ఛాలెంజ్ చేస్తున్న నా మీద పోటీ చేసి గెలుపొందు నేను రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ చేశారు. ఇప్పటినుండి రేణుకా చౌదరికి న్యాయపరమైన చిక్కులనుండి, మా మహిళా కార్యకర్తల నుండి సమస్యలు ఎదురవుతాయి జాగ్రత్త అని హెచ్చరించారు. కేవలం ఈ 4 సంవత్సరాల్లో రూ.1200 కోట్లు నిధులు మంజూరు చేపిచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. వలస పక్షుల గురించి మేము పట్టించుకోవద్దని, మనం కూడా పట్టించుకోవద్దని అన్నారు. వాళ్ళు 6 నెలలకు ఒకసారి వచ్చి వెళ్తుంటారని తెలిపారు. మేము ఇక్కడే పుట్టాం ఇక్కడే పెరిగాం ఇక్కడే పోటీ చేస్తాం గెలుపొందుతామని అన్నారు. దూషించేవారు ఏ పార్టీ వారైనా నాపై పోటీ చేసి గెలుపొందాలి. కరోనా సమయంలో కనీసం కాకరకాయ కూడా పంచని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు ప్రజల గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం టికెట్ లు అమ్ముకుని బ్రతుకుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో లేదు కనీసం గల్లీలో కూడా లేదని ఆరోపించారు. ఓటు కి నోటు కేసులో చిప్పకూడు తిన్న రేవంత్ రెడ్డి కూడా నా గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. మన అజెండా కేవలం ఖమ్మం సంక్షేమమే అని తెలిపారు.

# న్యాయానికి సంకేళ్లా..?




**వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో సంకెళ్లు తో నిరసన, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం , బిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం .**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం జడ్పీ కూడలిలో హైదరాబాద్ లోటోస్ పాండేలో వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ అరెస్టు పై వైస్సార్ తెలంగాణ పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం తుంపాల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో సంకెళ్లు తో నిరసన తెలియజేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి బిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం పోరాటం చేస్తున్న షర్మిలను అక్రమంగా అరెస్ట్ చేశారని, ప్రశ్నించే గొంతుకను అణిచి వెయ్యడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన భారతీయ రాజ్యాంగము తో మేము సంతోషిస్తున్నాము మీరు ఇచ్చిన సమానత్వం సౌభ్రాతృత్వం మరియు సమసమాజ నిర్మాణం మొదలు పెట్టిన తమరు మాకు ఆదర్శ ప్రాయులు అయితే మీ ప్రజాస్వామ్య స్ఫూర్తి తో మేము తెలంగాణను తెచ్చుకున్నాము మా బ్రతుకులు మారతాయి అని సంతోషించాము కానీ తెలంగాణా కు కెసిఆర్ కుటుంబం రూపంలో ప్రజాస్వమ్యానికి సంకెళ్లు వేసిన కెసిఆర్ రాజ్యాంగం లో ప్రజాస్వామ్య పద్ధతిలో పార్టీ కార్యమాల్లో పాల్గొంటున్నా విపక్షాలను బలవంతపు నిర్బంధాలు అరెస్టు లు బీఆర్ఎస్ ప్రభుత్యం చేస్తుంది తెలంగాణ రాష్ట్రం లో ఈ కెసిఆర్ అక్రమాలకు తెలంగాణ తల్లి ఆత్మ వేదన చెందుతా ఉంది అన్నారు. కావున మా నాయకురాలు వైఎస్ షర్మిల అక్క ను అక్రమము గా వేదించి బందించి కోర్టు కి తీసుకెళ్లిన విధానము చాలా బాధాకరము అన్నారు. ఇకనైనా ఈ దిక్కుమాలిన కెసిఆర్ రాజ్యాంగం ను రద్దు చేసుకొని తమరు మాకు ప్రసాదించిన భారత రాజ్యాంగాన్ని అమలు జరిగేలా చూడాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమములో మర్రి శ్రీనివాస్, రావుల గంగరాజు, గణపారపు సురేష్, కందిమళ్ల హరీష్ సగ్గుర్తి సుధాకర్, గుండపనేని ఉదయ్, గాజుల వరుణ్, పాషా, వనపర్ల అరుణ, చంద్రకళ, బుల్లి, తదితరులు పాల్గొన్నారు.

# కలిసి పనిచేద్దాం..మళ్ళీ గెలుద్దాం

**మొదటి పేజీ తరువాయి..**

బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటిఅర్ ఆదేశాల మేరకు ఎర్పాటు చేసిన ఖమ్మం నియోజకవర్గ పార్టీ ప్రతినిధుల సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లాడారు. కేసీఅర్ నాయకత్వంలో 9 ఏండ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తద్వారా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావాలనే పట్టుదలతో గులాబీ నేతలు కృషి చేయలని సూచించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని, మూడోసారి గెలిపించి మళ్ళీ సీఎం కేసీఆర్‌కి ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రజక సంఘం రాష్ట్ర నాయకులు రెగళ్ళ కొండల అధ్వర్యంలో పలువురు మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రఘునాధపాలెం మండలం వెపకుంట్ల గ్రామం నుండి సీపీఐఎంఎల్ పార్టీ నుండి శీలం మల్లయ్య అధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు ప్రజలకు వివరించాలని సూచించారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ఎక్కడికక్కడ వివరించాలన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీలను కేంద్రం తన స్వార్థరాజకీయాల కోసం ఎలా వాడుకుంటున్నదో ప్రజలకు చెప్పాలని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూన కల్లు నీరజ, చైర్మన్ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు హాజరయ్యారు.



# చీమలపాడు ఘటన బాధితులను అదుకుంటాం

ఖమ్మం, ఏప్రిల్ 25(విజయం న్యూస్):

చీమలపాడు ప్రమాద బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మంత్రి చీమలపాడు ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఎక్స్ గ్రేషియా అందించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమన్నారు. సంఘటన జరిగిన సమయంలో అందరిని సమన్వయం చేసుకొని, మరణించిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షలు, గాయపడిన వారికి రూ. 2.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు, మరుసటి రోజు మంత్రి కేటీఆర్ గాయపడిన వారిని హైదరాబాద్ నిమ్స్ లో పరామర్శించి, ప్రకటించిన ఎక్స్ గ్రేషియా త్వరగా అందించాలని తెలిపినట్లు ఆయన అన్నారు. చనిపోయిన కుటుంబాల వారికి చీమలపాడు నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని, గాయపడిన వారికి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని అన్నారు. అంగవైకల్యం పొందిన వారికి ఆరోగ్యవంతులైన తర్వాత కృత్రిమ కాళ్ళు అందిస్తామని, వారి జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది చేకూరుస్తామని ఆయన తెలిపారు. బాధిత కుటుంబాల పిల్లలకు వారు అడిగిన చోట రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేరుస్తామని , అన్ని వేళల సమిష్టిగా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ, సంఘటన కళ్లారా చూసి చాలా బాధపడినట్లు తెలిపారు. తన జీవితంలో ఇంతగా బాధపడలేదని, తట్టుకోలేక పోయినట్లు ఆయన అన్నారు. అధికార యంత్రాంగం అంతా కదిలిందని, అందుబాటులో ఉన్న వాహనాల్లో బాధితులను తరలించి ప్రాణనష్టం ఎక్కువ జరగకుండా చూసినట్లు, మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ కు పంపినట్లు ఆయన తెలిపారు. ఒక కుటుంబంలో సంఘటన జరిగితే ఎలా స్పందిస్తారో, అందరూ అలా స్పందించినట్లు ఎంపీ అన్నారు. ప్రభుత్వం నుండి ఇంకా ఏం చేయాలో అంతా అందిస్తామని, పిల్లల విద్య, పథకాల లబ్ది చేకూర్చుతామని ఆయన తెలిపారు. నామా ముత్తయ్య ట్రస్ట్ నుండి సహాయం చేసినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, సంఘటన చాలా దురదృష్టకరమన్నారు. ఇదివరకు ఏ సంఘటనలో జరగని సహకారం ఇప్పుడు అందిస్తున్నామన్నారు. అధికార కోణం కాకుండా, మానవతాదృక్పథంతో అందరూ సహకరించారన్నారు. భవిష్యత్తులో ఏమేం హామీలు ఇచ్చామో అన్ని నెరవేరుస్తామన్నారు. కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ప్రమాదంలో 4 గురు మృతిచెందినట్లు, 5 గురు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. ఎక్కడ ప్రమాదం జరిగిన వారిపై ఆధారపడ్డ కుటుంబాలకు రూ. 4 లక్షల వరకు ఎక్స్ గ్రేషియా వస్తుందని, మంత్రి ప్రత్యేక చొరవతో మరణించిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షలు, గాయపడిన వారికి రూ. 2.5 లక్షలు మంజూరు అయినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం ద్వారా బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ, సంఘటన చాలా బాధాకరమని, సత్వర ఆదేశాలు జారిచేసి, అతిత్వరలో ఎక్స్ గ్రేషియా అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రైతు బంధు సమితి కన్వీనర్ ఎన్. వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, సింగరేణి మండల తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిపి మాలోతు శకుంతల, చీమలపాడు గ్రామ సర్పంచ్ కిషోర్, అధికారులు, బాధిత కుటుంబాల సభ్యులు తదితరులు వున్నారు.





# కాంగ్రెస్ పార్టీలో ఆయనే కీలకమా..?

- ఇల్లందు నియోజకవర్గంలో ఉద్దండుడు ఎస్కే జానీ
- మైనార్టీ వర్గంలో పట్టున్న నాయకుడు
- కరోనా సమయంలో నిరుపేదలకు ఆపద్బాంధవుడు
- ఎస్ కే జానీ వైపు చూస్తున్న కాంగ్రెస్ టికెట్ ఆశావాహులు
- అధికార పార్టీ ఆశలు, ఆఫర్లు ఇచ్చిన తలొగ్గని నాయకుడు

(తమ్మిశెట్టి, ఇల్లెందు-విజయ న్యూస్)

**కాంగ్రెస్ పార్టీ చితికి, చతికిపోతుంది. దేశవ్యాప్తంగా కొందరు పార్టీని కాపాడుతు న్నారు. అందులో వేకైక వ్యక్తి ఎస్ కే జానీ. ఇల్లెందు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి కీలక ంగా మారారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బయటపడేసిన వ్యక్తిగా చరిత్ర సృష్టించాడు. ఈ నేపథ్యంపై విజయం ప్రతినిధి ప్రత్యేక కథనం.**

కాంగ్రెస్ పార్టీ పుట్టుకతో రక్తం పంచుకుంటారు ఎన్ని ఆటంకాలు, అయినా ఎన్ని అవాంతరాలు జరిగిన వెనక్కి తగ్గరు ఆ కోవకు చెందిన వ్యక్తి ఎస్ కే జానీ పుట్టుకతో కాంగ్రెస్ కుటుంబం.ఇల్లెందు కూరగాయ మార్కెట్లో మంచి పేరున్న వ్యక్తి. తండ్రి తల్లి స్వగృహం ఇల్లెందు మండలం రాగబోయిన గూడెం. తండ్రి స్వగ్రామం ప్రస్తుత మహబూబాద్ జిల్లా డోర్నక ల్ మండలం. జానీ పుట్టకతో ఇక్కడే ప్రస్థానం మొదలైంది. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి చేదుడు వాదుడుగా నిలిచాడు. వాస్తవానికి చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ చాలా ఇబ్బంది పడుతున్న సమయంలో అండగా ఉండి 2018లో కాంగ్రెస్ పార్టీని గట్టుకు చేర్చిన వేకేక వ్యక్తి జానీ. ప్రస్తుత నేపథ్యంలో మరో మారు ఆయనవసరం లేకపోలేదు. కాంగ్రెస్ నుండి సీట్ ఆశిస్తున్న ఆశాహెూలంతా ఆయనకు టచ్ లో ఉన్నారు.

### మైనార్టీ వర్గంలో గట్టి పట్టున్న నాయకుడు

ఇల్లెందు ముస్లిం మైనార్టీ వర్గంలో గట్టి పట్టున్న నాయకుడు జానీ. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉన్నాడు అదేవిధంగా మైనార్టీ వర్గాల్లో మంచి పేరు సంపాదించాడు. ఎన్ని ఆటంకాలు ఎదురైన వెనుతిరిగి చూడలేదు అందుకే పట్ల ముస్లిం మైనార్టీ సోదరులు కుటుంబాలు ఆసక్తి చూపుతున్నాయి. వాస్తవం చెప్పాలంటే ఇల్లెందు పట్టణంలో సహాయం చేసే గుణం అందరికీ ఉండదు. చేసేవారు ఉంటే అందులో ఎస్కే జానీ ఒకరు.

### - కరోనా సమయంలో ఆపద్బాంధవుడు

కరోనా సమయంలో ఆపద్బాంధవుడు ఎస్కే జానీ. ఇల్లెందు పట్టణంతోపాటు, చుట్టుపక్కల గ్రామాలకు ఉచితంగా కూరగాయలు పంపిణీ చేసిన చరిత్ర ఆయనకి దక్కింది. మొదటి నుంచి కూరగాయల వ్యాపారం ఆయన సొంతం. కరోనా సమయంలో ఆయన త్యాగం అంతా ఇంత కాదు. ఇల్లెందు పలు వార్డులతోపాటు చుట్టుపక్కల మండలాలైన పలు గ్రామాలకు కూరగాయల పంపిణీ చేసిన ఏకైక వ్యక్తిగా నిలిచారు.

### - ఆయన వైపు చూస్తున్న ఆశవహులు

ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో జానీ వైపే ఆశావహులు మొగ్గు చూపుతున్నారు. నిజానికి చెప్పాలంటే ఇల్లెందు పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి జానకి తప్ప, సరితూగే నాయకుడు లేకపోవడం గమనహరం. అదేవిధంగా పార్టీని కాపాడుకుంటూ వస్తున్నాడు. 2015లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నాడు. అప్పటినుండి కాంగ్రెస్ పార్టీ ని తన వంతుగా బలోపేతం చేస్తూ మన్నులను అందుకుంటున్నాడు. కాంగ్రెస్ పెద్దలు రేవంత్ రెడ్డి తో సహా సీనియర్లంతా ఆయనకి టచ్ లో ఉండడం విశేషం. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీటు విషయంలో ఢిల్లీ పెద్దలు ఆయనకు టచ్లో వచ్చినట్టు సమాచారం.

### - తలగ్గొని నాయకుడు

అధికార పార్టీ ఎన్ని ఆశలు ఆఫర్లు చూపిన తలొగ్గని నాయకుడుగా జానీముద్రపడ్డాడు. కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి చేయూతనిచ్చాడే తప్ప, ఇతర ఏ పార్టీ వైపు మొగ్గుచూపులేదు. అధికార పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో పదవులు, ఆఫర్లు ఇచ్చిన తిరస్కరించాడు. కాంగ్రెస్ పార్టీకే కట్టుబడి ఉంటానని కుండబద్దలు కొట్టాడు. పార్టీ మారడం అంటూ జరగదని తెగేసి చెప్పాడు. అలాంటి నాయకుడు పట్ల ప్రజలు విశ్వాసంతో ఉన్నారు. అదే విధంగా కార్యకర్తలకు తన వంతు చేయూతనిస్తూ ఆర్థికంగా సహకరిస్తున్నాడు. ఆయన పట్ల పిసిసి పెద్దలు, ఏఐసిసి పెద్దలు టచ్ లో ఉన్నట్లు తెలుస్తుంది.

# సర్ధార్ పటేల్ స్టేడియంలో టెన్నిస్ కోర్టుల నిర్మాణం పూర్తి చేయండి

## నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 25(విజయం న్యూస్):** సర్దార్ పటేల్ స్టేడియంలో చేపడుతున్న టెన్నిస్ కోర్టుల ఫైనల్ కోటింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేసి, క్రీడాకారులకు అందుబాటులో తేవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మించిన నూతన టెన్నిస్ కోర్టులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ, రూ. 93 లక్షల వ్యయంతో చేపట్టిన పనుల్లో 3 సింథటిక్ టెన్నిస్ కోర్టులు, గ్యాలరీ, ఇతర సౌకర్యాలకల్పన పనులు పూర్తయి తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో టెన్నిస్ కోర్టుల నిర్మాణం చేసినట్లు ఆయన అన్నారు. ఫైనల్ కోటింగ్ ప్రగతిలో ఉన్నట్లు, కోర్టులో నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో నల్గొండలో జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీల్లో అండర్ 13 విభాగంలో సింగిల్స్ లో గోల్డ్ మెడల్, డబుల్స్ లో సిల్వర్ మెడల్, అండర్ 11 విభాగంలో కాంస్య పతకాలు సాధించిన జిల్లాకు చెందిన బాల, బాలికలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పరంధామ రెడ్డి, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, ఏ ఇ ఆదిత్య రాజ్, అధికారులు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళా కూలీలు

## వారి పార్థివ దేహాలను సందర్శించి శ్రద్దాంజలి ఘటించిన ఎమ్మెల్యే సండ్ర

## సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన వెంకటవీరయ్య

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

కల్లూరు పట్టణం లోని అంబేద్కర్ నగర్ కు చెందిన మహిళలు కూలీ పనులకు వెళుతుండగా జరిగిన ఆటో ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలను వారి వారి నివాస గృహాలకు వెళ్లి శ్రద్దాంజలి ఘటించిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జరిగిన ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ... మృతుల పట్ల తీవ్ర సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చంద్రరావు, బి.అర్.ఎస్ మండల సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్, నాయకులు మేకల కృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉబ్బన వెంకటరత్నం, బైర్ల కాంతారావు, నాయకులు ఏఎంసీ డైరక్టర్ కట్టా అర్లప్ప, సీహెచ్ కిరణ్, బి.వి., వార్డు సభ్యులు దయాల కిషోర్ దత్, బీరవల్లి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.





## ఎర్లీబర్డ్ పథకం కిందా 5శాతం పన్ను రాయితీ

- ఈనెలాఖరు వరకే అవకాశం
- సమీక్ష సమావేశంలో అధికారులకు సూచించిన మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ సురభి

**ఖమ్మం కార్పోరేషన్, ఏప్రిల్ 25(విజయం న్యూస్):**

ఎర్లీ బర్డ్ పథకం క్రింద 5 శాతం పన్ను రాయితీ పొందుటకు ఈ నెలాఖరు వరకే అవకాశం ఉన్నట్లు, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కమీషనర్ మున్సిపల్ కార్యాలయంలో ఎర్లీ బర్డ్ పన్ను రాయితీ వసూళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎర్లీ బర్డ్ పథకం పై ప్రజల్లో అవగాహన కల్పించి, ముందస్తు పన్ను చెల్లించే విధంగా చైతన్యం తేవాలన్నారు. కార్పొరేషన్ లో రూ. 30.87 కోట్ల ఆస్తి పన్ను డిమాండ్ ఉండగా, ఎర్లీ బర్డ్ స్కీం లో 5 శాతం రాయితీతో ఇప్పటివరకు రూ. 5 కోట్ల 76 లక్ష లు వసూలు అయినట్లు ఆయన అన్నారు. రూ. 10 కోట్లు ఎర్లీ బర్డ్ క్రింద ముందస్తు పన్ను వసూలుకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు ఆయన తెలిపారు. పన్ను వసూళ్లకు 24 మంది ప్రత్యేక అధికారులని బిల్ కలెక్టర్ కు కేటాయించడం జరిగినట్లు ఆయన అన్నారు. ప్రజలందరికీ ప్రత్యేక అధికారులు, బిల్ కలెక్టర్ కలిసి ఎర్లీ బర్డ్ క్రింద ముందస్తు పన్ను చెల్లించి 5 శాతం పన్ను రాయితీ పొందడంపై వివరించి ఈ సదావకాశాన్ని అందరూ ఉపయోగించుకునేలా చూడాలని కమీషనర్ తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, ప్రత్యేక అధికారులు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## కుర్మవల్లిలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన సర్పంచ్ ఐలూరి లక్ష్మి

**తల్లాడ ఏప్రిల్ 25 (విజయం న్యూస్)**

కుర్నవల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపుమేరకు మంగళవారం కుర్మవల్లి గ్రామం సర్పంచ్ ఐలూరి లక్ష్మి చేతుల మీదుగా బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని, పార్టీ బాగా ఉంటేనే పార్టీ మనందరం కూడా బాగుంటామని, కావున పాతి కుటుంబ సభ్యులమైన మనందరం కన్నతల్లి లాంటి పార్టీని మరింత అనుభవితం చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహకారంతో గ్రామ అభివృద్ధికి చేస్తున్నామని, అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు ఐలూరి శివారెడ్డి, గ్రామ పెద్దలు రామారావు, ముసల రెడ్డి, బసిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పాపులు, మహిళలు యువకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బీఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

- పార్టీని మనం కాపాడుకుంటే..పార్టీ మనలన్ని కాపాడుతుంది
- సత్తుపల్లిలో బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య
- 200 అడుగుల వెడల్పు, 10 అడుగుల ఎత్తు గల భారీ హోర్డింగ్ ను బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీని పురస్కరించుకొని ఆవిష్కరించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య
- సత్తుపల్లి నుండి కొవ్వూరు వరకు రైల్వే లైనును నిర్మాణం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఎమ్మెల్యే సండ్ర

**(సత్తుపల్లి-విజయంన్యూస్)**

సీఎం కేసీఆర్ పాలన దేశానికి అదర్శమని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య కొనియాడారు. సత్తుపల్లి పట్టణంలో నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సందర్భంగా ప్రజాప్రతినిధుల సభను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లిలోని అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లికి పూలమాల వేసి మోటార్ సైకిల్ పై ర్యాలీగా విచ్చేసి బిఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ప్లీనరీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సత్తుపల్లి వాసులు రైల్వే ప్రయాణం చేయాలంటే ఖమ్మం కానీ కొత్తగూడెం కానీ ఏలూరు కానీ విజయవాడ కానీ పోయి రైలు ప్రయాణాన్ని ప్రారంభించాల్సిన స్థితి ఉందని, సింగరేణి వారు ఏర్పాటు చేసిన 670 కోట్ల రూపాయల నిధులతో భద్రాచలం రోడ్డు నుండి సత్తుపల్లి వరకు రైల్వే లైను నిర్మాణం పూర్తి ఆయనను ఇది బొగ్గు రవాణాకు మాత్రమే ఉపయోగిస్తున్నారని, సత్తుపల్లి నుండి ఆంధ్రప్రదేశ్ లోని కొవ్వూరు వరకు 116.8 కిలోమీటర్ల దూరంకి రైల్వే లైను నిర్మించి ప్రజారావాణకు అనుగుణంగా మార్చినట్లయితే సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని రైల్వే నిర్మాణం చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని ప్రతిపాదించారు.



పార్టీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. లేనిదిలో పలువురు ప్రజాప్రతినిధులు వ్యవసాయం, రైతు సంక్షేమం, దేశానికి దిక్సూచి దళిత బంధు, అంబేద్కర్ విగ్రహం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, సబ్బండ వర్గాల సంక్షేమం, విద్యా వైద్య రంగాల సమగ్ర అభివృద్ధి, రైతుల ఆత్మబంధువు కేసీఆర్ తదితర తీర్మానాలను ప్రతిపాదించి ఆమోదించారు.

### 100 అడుగుల ఎత్తు హోర్డింగ్‌లు

సత్తుపల్లిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులను తెలుపుతూ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అధ్వర్యంలో ఏర్పాటుచేసిన 200 అడుగుల వెడల్పు, 10 అడుగుల ఎత్తు గల భారీ హోర్డింగ్ బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీని పురస్కరించుకొని ఏర్పాటు చేశారు. ఎల్ ఈడీ స్క్రీన్ లపై సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి పనులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రదర్శన చేశారు. అన్ని ప్రభుత్వ పథకాలతో కూడిన హోర్డింగ్ చాలా అద్భుతంగా ఉందని బీఆర్ఎస్ నాయకులు ప్రశంసించారు. ఈ హోర్డింగ్ ను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అవిష్కరించారు.

# పదోన్నతిపై వెళుతున్న

## ఆర్టీసీ ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఆర్టీసీ ఖమ్మం డిపోలో సుదీర్ఘకాలం ఏడిసి,కండక్టర్,మెకానికులుగా పనిచేస్తూ పదోన్నతి పొంది సత్తుపల్లి,మధిర డిపో లకు మరియు ఆర్టీసీ తనిఖీ అధికారిగా వెళుతున్న ఆర్టీసీ ఉద్యోగులు పొగాకు వెంకటకృష్ణ,రామా శ్రీనివాసరావు,కొలిపాక శ్రీహరిలను స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం సాయంత్రం సిహెచ్.వీ రామయ్య స్మారక భవనంలో గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటు అయిన కార్యక్రమంలో కండక్టర్ నుంచి ఎడిసిగా పదోన్నతి పొందిన పొగాకు వెంకటకృష్ణ,మెకానిక్ నుండి టెక్నికల్ ఏడిసి గా పదోన్నతి పొందిన రామా శ్రీనివాసరావు,ఏడిసి నుండి ట్రావెలింగ్ టికెట్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన కొలిపాక శ్రీహరి లను స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు,ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ఖమ్మం డిపో కార్యనిర్వాహక అధ్యక్షులు గుర్రం రామారావు లు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదోన్నతి పై వెళుతున్న వారు వారి ఉద్యోగ జీవితంలో అంకిత భావంతో పనిచేసి అధికారుల మన్ననలు పొందారని,అదే సందర్భంలో యూనియన్ కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొన్నార ప్రశంసించారు.ఇదే రకమైన ఒరవడి తో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ,అధికారుల మన్ననలు పొందుతూ, కార్మిక సమస్యల పరిష్కారంలో,యూనియన్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.పదోన్నతి పై వెళ్తున్న వారు మరిన్ని పదోన్నతులు పొంది తిరిగి ఖమ్మం డిపోకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిపో కమిటీ ప్రచార కార్యదర్శి పగిల్లపల్లి నరసింహారావు, కోశాధికారి రోశయ్య,డిపో కమిటీ నాయకులు యనబోతుల శ్రీనివాస్,బిపిసి రావు,ఎండి గౌస్, గుండపునేని కృష్ణ,ఎం.కృష్ణయ్య,బుగ్గవీటి లింగమూర్తి, ఉర్లకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టండి
# రోడ్డెక్కిన ఉపాధ్యాయ కుటుంబాలు

- 13 జిల్లాల కలెక్టరేట్ల ఎదుటి శాంతి ర్యాలీలో భాగంగా ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిరసన
- జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం
- 16 నెలల సుదీర్ఘ నిరీక్షణ చిన్నాభిన్నం అవుతున్న కుటుంబాలు
- ముఖ్య మంత్రి మాటని నిలపాలని వేడుకలు..

**(ఖమ్మం-విజయం న్యూస్):**

ఉపాధ్యాయ దంపతుల బదిలీల కోసం సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులు 13 జిల్లాల కలెక్టరేట్ల ఎదుట తమ పిల్ల పాపలతో సహా కుటుంబాలుగా శాంతి ర్యాలీ నిర్వహించారు . జీవో 317 అమలులో భాగంగా ఉపాధ్యాయ దంపతులను ఒకే జిల్లాకు కేటాయించాల్సి ఉంది కాని కొన్ని సాంకేతిక కారణాల వలన 13 జిల్లాల్లో దంపతులు బదిలీలు నిలిచిపోయాయి . 16 నెలల క్రితం నిలిచిపోయిన బదిలీలు నేటికీ పూర్తవలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వందలాది ఉపాధ్యాయ దంపతులు భర్త ఒక జిల్లాలో, భార్య మరో జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు . 24వ తారీకు చివరి పని దినం కావడంతో విధులు పూర్తి చేసుకున్న అనంతరం 25వ తారీఖున 13 జిల్లాల్లో కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయ దంపతులు తమ పిల్లాపాపలతో కుటుంబాలుగా శాంతి ర్యాలీ నిర్వహించారు. 2021 డిసెంబర్లో ఉపాధ్యాయుల జిల్లా కేటాయింపు ప్రక్రియ పూర్తవగా, అందులోనే భాగమైన దంపతులను ఒకే జిల్లాకు చేర్చాల్సిన విషయం నేటికీ అపరిష్కృతం గానే ఉంది. దీంతో ఉపాధ్యాయ దంపతులు భర్త భార్య ఒకే జిల్లాలు చేరుకోవడం కోసం గడిచిన 16 నెలలుగా ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించుకుంటూనే ఉన్నారు. గడిచిన జనవరిలో స్కూల్ అసిస్టెంట్ విభాగంలోని 615 మందికి రీ అలెకేషన్ ఆర్డర్లు ఇచ్చిన ప్రభుత్వం, మరొక 1600 మందికి స్పౌజ్ కోటాలో ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంది. వీరంతా 2022 జనవరి నుంచి ఉపాధ్యాయ దంపతులు బదిలీల కోసం నిరీక్షిస్తూనే ఉన్నారు. ఉపాధ్యాయ కుటుంబాలు, విద్యా బోధనపై ప్రభావం ఉందని తెలిపారు. 16 నెలలుగా స్పౌజ్ బదిలీల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. భర్త ఒక జిల్లా, భార్య మరొక జిల్లాలో విధుల్లో ఉండడం తో రెండు కుటుంబాలుగా విడిపోయి బతుకుతున్నారు. పిల్లలను అయితే హాస్టల్లో, లేకుంటే చెరొకరుగా పంచుకొని కాలం వెళ్లదీస్తున్నారు. వయోదికులైన తల్లిదండ్రులను చూసు కోలేని పరిస్థితుల్లో ఉపాధ్యాయ కుటుంబాలు తీవ్ర మానసిక ఆందోళనకు లోనవుతున్నాయి. ఈ పరిణామాలు విద్యా బోధన నాణ్యత, సమర్థత , నైపుణ్యం పై తీవ్ర దుష్ప్రభావాన్ని చూపుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి మాటే ముద్దు దంపతులు విడిగా వద్దు. ఉద్యోగస్తులైన దంపతులు ఒకే చోట పని చేస్తేనే ఉత్పాదకత పెరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పలుమార్లు అసెంబ్లీ సాక్షిగా ప్రస్తావించారు. అంతేకాక ఉపాధ్యాయ దంపతులను ఒకే జిల్లాకు చేర్చేందుకు వీలుగా మేము 1655 ను రూపొందించారు. కానీ ఈ ఉత్తర్వులేవి అమలు కాకపోవడం వందలాది



ఉపాధ్యాయ కుటుంబాలకు శాపంగా మారింది. తమ సమస్యను పరిష్కరించవలసిందిగా గడిచిన 16 నెలలుగా ఉపాధ్యాయ దంపతులు అధికార పార్టీ పెద్దలు, మంత్రుల చుట్టూ, అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. అయినా నేటికి వీరి సమస్య సమస్యగానే ఉంది. ఇప్పటికైనా కరుణించండి అని వేడుకున్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా పూర్తవడంతో తమ భవిష్యత్తు ఏంటి అనే ఆందోళనలో ఉపాధ్యాయ దంపతులు ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు పెద్ద మనసుతో తమ బాధను అర్థం చేసుకొని బదిలీలను వెంటనే చేపట్టాలని కలెక్టర్లకు విన్నవించుకున్నారు. ఇక ఎంత మాత్రమూ ఈ వేదన భరించలేమని మహిళా ఉపాధ్యాయులు కంటతడి పెట్టుకున్నారు. మిగిలిపోయిన స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, భాషా పండితులు స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టాలని వారు ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్పౌస్ ఫోరమ్ ఖమ్మం బాధ్యులు బి.అమృ, ఎం.కోటి, సిహెచ్.వెంకటేశ్వర్లు, ఎస్.విజయ్, బి.శ్రీరామ్, సరస్వతి, సక్కుబై, సునీత, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభలో ఎంపీపీ దొడ్డ

**తల్లాడ ఏప్రిల్ 25 (విజయం న్యూస్)**

రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు,టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన సత్తుపల్లిలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభ ఐదు మండలాల ముఖ్య ప్రతినిధులతో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల నుండి నియోజకవర్గ స్థాయి ముఖ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా తల్లాడ మండలం నుండి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై పార్టీ యొక్క ఆవిర్భావ అవసరతను తెలియజేశారు రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రజా క్షేత్రంలో పనిచేసి ప్రజా అవసరతలను తీర్చాలని అందుకు ప్రతి ఒక్కరం కృత నిచ్చీయులమై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రతినిధులను కోరారు.ఈ కార్యక్రమంకు తల్లాడ మండలం నుండి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జెడ్పిటిసి దిరిశాల ప్రమీల, పార్టీ ప్రెసిడెంట్ వీరమోహన్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట లాల్,వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు,సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం కోటిరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.





## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ దొడ్డ

**తల్లాడ ఏప్రిల్ 25 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలో అన్నారు గూడెం గ్రామంలో మంగళవారం తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు అన్నారుగూడెంలో ఇప్పటికీ 90 శాతం పైగా సిసి రోడ్ల నిర్మాణం పూర్తయిందని అన్ని రోడ్లు మూడు నెలల్లో పూర్తి అవుతాయని అన్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో మండలం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం కార్యకర్తలు అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, కోవెల కృష్ణయ్య ,దొడ్డ చిన్న శ్రీనివాసరావు,మారెళ్ళ దేవేంద్ర,దుగ్గినేని సత్యనారాయణ, తాలూరి బుల్లి రాములు,పావురాల కృష్ణయ్య, ఎస్ కే జానీ, ముచింతల నరసింహారావు ఇస్నేపల్లి శ్రీనివాసరావు, స్టాలిన్ బసవయ్య, మదర్ ఎస్ కే నాగు గ్రామానికి చెందిన కార్యకర్తలు హాజరయ్యారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డీసీఎంఎస్ చైర్మన్ రాయల

**తల్లాడ ఏప్రిల్ 25 (విజయం న్యూస్)**

తల్లాడ మండలంలోని గంగదేవి పాడు సహకార సొసైటీ ఆధ్వర్యంలో నూతనకల్ గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. అంతేకాకుండా దళారులకు అమ్మకుండా మంచి మద్దతు ధరతో ప్రభుత్వం వీటిని కొనుగోలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మంచి ధరను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ తూము వీరభద్రరావు, గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, నాయకులు శెట్టిపల్లి లక్ష్మణరావు, కల్యాణపు కృష్ణయ్య, కల్యానపు వెంకటేశ్వర్లు, రాంబాబు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తల్లాడ ఏప్రిల్ 25 (విజయం న్యూస్)**

తల్లాడ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు పార్టీ జెండాను ఎగరవేసి నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యకర్తలు జై బిఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వీర మోహన్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చల్లా నాగులు, వైరా మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, తల్లాడ ఉపసర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, అంబేద్కర్ నగర్ సర్పంచ్ కిరణ్ బాబు, పట్టణ అధ్యక్షులు జివిఆర్, పెరిక నాగేశ్వరరావు, మోదుగు ఆశీర్వాదం, గుండ్ల నాగయ్య, తేలూరి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను బలోపేతం చేద్దాం
### - ఉద్యమకారుడు దేరంగుల పోశం

**(ఇల్లెందు-విజయం న్యూస్)**

బిఆర్ఎస్ ను బలోపేతం చేద్దామని గ్రామీణ స్థాయిలో పటిష్టం చేద్దామంటూ ఉద్యమకారుడు, సీనియర్ నాయకుడు దేరంగుల పోశం పిలుపునిచ్చారు. మంగళవారం ఈ మేరకు ఆ పార్టీ ఆవిర్భావం సందర్భంగా ఇందిర నగర్ లో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ లాంటి నాయకుడు దేశానికి అవసరమని పిలుపునిచ్చారు. అదేవిధంగా పార్టీని గడపగడపకు తీసుకెళ్లాలని తోటి కార్యకర్తలకు సూచించారు .ఇందిరానగర్ లో పార్టీ పటిష్టంగా ఉందన్న ఆయన మరింత బలోపేతం కోసం కృషి చేయాలి అన్నారు. కెసిఆర్ పథకాలను గడపగడప తీసుకెళ్లాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేరంగుల సాయి, దేరంగుల బబ్లు ఖమ్మం పార్టీ రేణుక నరసింహారావులు పాల్గొన్నారు.



vijayam_daily
vijayam_telugu
vijayam_news
విజయం

# ప్రతిపక్షాలు ఆరోపణలకు అర్థం లేదు

- పిచ్చిపిచ్చి ప్రేలాపలను పలుకుతున్నారు
- మళ్లీ బీఆర్ఎస్ దే విజయం
- ప్రతిపక్షాలపై మండిపడిన రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర
- బీఆర్ఎస్ ప్రతినిధుల సభకు హాజరైన ఎంపీ

**(కూసుమంచి,ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ప్రతిపక్ష పార్టీల ఆరోపణలకు అర్థం లేదని, వారు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, వారి ఆరోపణలకు అర్థం లేదని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి నాయకత్వంలో జరిగిన బీఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సమావేశానికి ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ఒకప్పుడు మనం నీళ్లకు చాలా గోస పడ్డామని, స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి వల్ల ఇప్పుడా బాధ ఏ మాత్రం లేదన్నారు.కాళేశ్వరం,సమ్మక్క సారలమ్మ,మల్లన్న సాగర్,కొండపోచమ్మ ప్రాజెక్టుల వల్ల నీళ్లు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు.అలాగే, సీతారామ ప్రాజెక్టు పూర్తి కావొచ్చిందని, దీంతో గోదావరి తో కృష్ణా అనుసంధానం అవుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు నిండుగా కనిపిస్తున్నాయని,కాలువలు పారుతున్నాయని,మండేఎండల్లో కూడా చెరువులు, కుంటలు అలుగులు పారుతున్నాయని వివరించారు.భూగర్భ జలమట్టాలు బాగా




పెరిగిపోయినయ్, బావులు నిండుగా ఉన్నాయని,చేతులతో నీళ్లు అవలీలగా తోడుకుంటున్నామన్నారు.ఇక విద్యుత్, సాగునీరు, రైతుబంధు సాయం ఉచితంగా అందుతుండడంతో ఏటా మూడు పంటలు భేఫికరుగా పండించుకోవచ్చని పేర్కొన్నారు. ఈవిధంగా దండుగ అనుకున్న వ్యవసాయాన్ని పండుగ అని నిరూపించి దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణను తీర్చిదిద్దిన మహానేత కేసీఆర్ నాయకత్వం కోసం దేశం ఎదురు చూస్తున్నదని వివరించారు.

### పిచ్చి ప్రేలాపనలకు స్వస్తి పలకండి,పాలక పక్షంపై విమర్శలు తగవు: ప్రతిపక్షాలకు హితవు పలికిన ఎంపీ రవిచంద్ర

జెడ్పీ చైర్మన్, పార్టీ నియోజకవర్గ ఇంచార్జి లింగాల కమల్ రాజు నాయకత్వాన జరిగిన ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొమ్మెర రాంమూర్తి, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,పెద్ద సంఖ్యలో గులాబీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ప్రతిపక్షాల నాయకులు పిచ్చిపిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని,పాలకులపై అనవసరమైన విమర్శలు తగవని,మానుకోవాలని హితవు పలికారు.ప్రతిపక్ష నాయకులు నోటికి అదుపు లేకుండా ఇష్టారీతిలో మాట్లాడుతున్నారని,వాళ్లేం చూస్తున్నారో, అసలేం మాట్లాడుతున్నారో వాళ్లకే అర్థం కాని అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారని వ్యాఖ్యానించారు.నిరుద్యోగ నిరసన ఏంది,అసలు ర్యాలీ చేయడమెందుకని నిలదీశారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత ఐటీ,ఫార్మా



రంగాలు ప్రగతిపథాన దూసుకుపోతున్నాయని, 9లక్షల మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయి, ప్రభుత్వం 2లక్షల మందికి ఉద్యోగాలిచ్చిందని వివరించారు.ఇంకా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్న విషయాన్ని మరోసారి గుర్తు చేశారు.అసలు కొందరు నాయకులు ఎక్కడ నుంచి వచ్చారో,ఏం మాట్లాడుతున్నరో చైతన్యవంతులైన ఖమ్మం జిల్లా ప్రజలకు తెలుసన్నారు.వాళ్ల ఆటలు ఇక్కడ సాగవని,మధిరతో పాటు జిల్లాలోని అన్ని అసెంబ్లీ సీట్లను బీఆర్ఎస్ గెల్చుకుంటుందని స్పష్టం చేశారు.

# కేసీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుదాం...

- కార్యకర్తలకు అండగా ఉంటా.
- నియోజకవర్గాన్ని అభివద్ధి చేసుకుందాం...
- వైరాలో మాజి ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతికి ఘన స్వాగతం..
- పార్టీ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన డాక్టర్ బానోత్ చంద్రావతి..
- తెలంగాణ గిరిజన సాంప్రదాయ, కోలాట నృత్యాల నడుమ భారీ ర్యాలీలో డాక్టర్ చంద్రావతి..లి
- కార్యకర్తలను, నియోజక ప్రజలతో డాక్టర్ చంద్రావతి ఆత్మీయ పలకరింపు..
- 2000 మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చిన అశేష జనవాహిని..
- ర్యాలీలో స్టెప్పులేసిన డాక్టర్ చంద్రావతి



**(ఖమ్మం ప్రతినిధి,-విజయం న్యూస్)**

సీఎం కేసీఆర్ నాయకత్వంలో మనమంతా ముందుకు సాగుదామని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్దామని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోతు చంద్రావతి అన్నారు. మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి చంద్రావతి వైరా విచ్చేసి తన క్యాంపు కార్యాలయం ఎదుట గులాబీ జెండాను ఆవిష్కరించారు..తొలుత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ భానోత్ చంద్రావతికి తెలంగాణ సాంప్రదాయాలతో కోలాట నృత్యాలతో కళాకారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రావతి మాట్లాడుతూ..కేసీఆర్ నాయకత్వంలోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని, నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా ప్రతి కార్యకర్తను కలుసుకొని,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. మనందరి కుటుంబపెద్ద సీఎం కేసీఆర్ అని, కేసీఆర్ సంకల్పంతోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరిడవిల్లుతుందన్నారు.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మనమంతా మననియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో సీఎం సలహాలు సూచనలు ఆదేశాలను పాటిస్తూ పయనిద్దామని పిలుపునిచ్చారు..జెండా పండుగ కార్యక్రమానికి విచ్చేసిన అశేష జనవాహిని, కళాకారుల బృందం,తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నృత్యాలుచేసిన గిరిజన సహోదరిమణులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు,పార్టీ శ్రేణులకు, తనఅభిమానులకు వైరా నియోజకవర్గ



ప్రజలందరికీ పేరుపేరునా తాను కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ఈ ర్యాలీ అద్యాంతం జై కేసిఆర్, జై కేటిఆర్, జై చంద్రావతి అంటూ కార్యకర్తలు పెద్ద యెత్తున నినాదాలతో వైరా నగర పురవీధులు మార్మోగాయి....మొత్తం 2000 మంది ప్రజలు ఈ జండా పండుగ కార్యక్రమానికి హాజరు కాగా, యువతీ యువకులు డాక్టర్ చంద్రావతితో సెల్ఫీలు దిగారు..ఈ కార్యక్రమంలో. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ బానోతు నీల, బానోతు చిన్న, బానోతు థావరియా, అమర్లపూడి లాజరు, మాజీ సర్పంచులు కొత్త వెంకటేశ్వర్లు, అమర్లపూడి మేరమ్మ, పోట్ల గోపాల్ రావు, అమర్లపూడి అనిల్, సాంబశివరావు పరిటాల వీరయ్య, గడ్డం మల్లేశ్వరరావు, పెరుగు గురవయ్య, తెలంగాణ ఉద్యమకారులు మందడపు శంకర్, బాణాల కాంతచారి, హనుమాయమ్మ, కిలారి పుల్లారావు, ఇటుకల రాజు, కళ్యాణ్, పార్టీ శ్రేణులు కార్యకర్తలు డాక్టర్ చంద్రావతి అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్‌ని విమర్శించడం సిగ్గు చేటు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

కాంగ్రెస్ చేసిన కృషితో నేడు పదవులు అనుభవిస్తున్న బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆరోపించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా సోమవారం జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేసిన నిరుద్యోగ యువతకు, అభిమానులకు, కార్యకర్తలకు, ట్రాఫిక్ ఇబ్బందులను కంట్రోల్ చేసిన పోలీస్ వారికి, సహకరించిన వాహన దారులకు అన్ని అనుబంధ సంఘాల నాయకులకు, తగు కవరేజీ ఇప్పించిన ప్రింట్ మరియు పత్రికా విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంలో జరిగిన నిరుద్యోగ నిరసన ర్యాలీ మిగతా జిల్లాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు.అంతే కాకుండా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క 400 కిలోమీటర్ల పాదయాత్ర విజవంతంగా పూర్తి చేసినందుకు విక్రమార్క గారికీ కృతజ్ఞతలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న పోరాటానికి వస్తున్న మద్దతు చూసి ఓర్వలేక జిల్లాలో బీఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని,ఇప్పుడున్న ప్రజా ప్రతినిధుల్లో ఏ ఒక్కరిది కాంగ్రెస్ ని విమర్శించే స్థాయి కాదని ఆ అర్హత కూడా లేదని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కాంగ్రెస్ చేసిన కృషి అని అభిప్రాయపడ్డారు. ఎంతోమంది ఆత్మ బలిదానాల త్యాగాల ఫలితాలతో సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే నేడు అలాంటి పార్టీపై అవాకులు చెవాకులు పేలడం దురదృష్టకరమని అన్నారు. బీఆర్ఎస్ ఎజెండా సంక్షేమమే అని చెబుతున్న బీఆర్ఎస్ నేతలకు సంక్షేమం గురించి తెలుసా అని ప్రశ్నించారు. రోడ్ల పొంటి కలర్ఫుల్ వాల్ పెయింట్ లతో, వీధి దీపాలతో సంక్షేమం సాధించినట్టా అని ఎద్దేవా చేశారు. రైతులను నిరుద్యోగులను మోసం చేస్తూ 8 ఏళ్లు కాలం గడిపారని ఆరోపించారు. రైతుబంధుతో ఎవరు ఎక్కువ లబ్ది పొందుతున్నారు బీఆర్ఎస్ నేతలు ఆలోచించాలని అన్నారు. రైతుబంధు ఇస్తూ పంట నష్టపరిహారం పక్కన పడేసారని, పంటలకు ఇన్సూరెన్స్ లేకుండా చేశారని అన్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే బీఆర్ఎస్ నేతలు ఆత్మీయ సమ్మేళనాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని తామే అభివృద్ధి చేశామని చెప్పుకోవడం హాస్యస్పదంగా ఉందని అన్నారు. నిరుద్యోగ నిరసన ర్యాలీకి వచ్చిన స్పందన చూసి టిఆర్ఎస్ నేతలకు మింగుడు పడడం లేదని అందుకే పని కట్టుకొని కాంగ్రెస్పై విమర్శలు చేస్తున్నారని హితవు పలికారు. యెనిమిది ఏండ్ల లో చేసిన అభివృద్ధి ఏది అని అడిగితే అర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, టీపీసీసీ ఉపాధ్యక్షలు మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరావు, పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరావు, జిల్లా సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,మిక్కిలినేని నరేందర్, ముస్తఫ, పల్లెబోయిన చంద్రం, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరులో రోడ్డు ప్రమాదం... ఆటోని ఢీ కొట్టిన కారు

**ఏన్కూరు ఏప్రిల్ 25 ( విజయం న్యూస్)**

ఏన్కూరులో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కూలీలు మృతి చెందగా మరో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. వీరిలో ఒకరిని హైదరాబాద్ కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి కల్లూరు నుంచి ఏనుకూరు వస్తున్న కూలీలతో ప్రయాణిస్తున్న ఆటో ను కొత్తగూడెం నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న మేకల వరమ్మ, బీరవెల్లి వెంకటమ్మ మృతి చెందారు. కోట సంధ్య, సుభద్ర, మేకల శాంతమ్మ, మేకల సువార్త, ఉబ్బన విజయ కుమారి, కోటా శారద, అలవాల నాగరాజు, ఉబ్బన సుజాతలకు కాళ్లకు చేతులకు, తలకు చాతిలో బలమైన గాయాలయ్యాయి. వీరిని స్థానిక పిహెచ్సిలో ప్రాథమిక వైద్యం చేయించి ఖమ్మం తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వీరంతా కల్లూరు అంబేద్కర్ నగర్ చెందినవారు. ఇద్దరు మృతి చెందటంతో ఆ గ్రామంలో విషాదం అలముకుంది. కూలీల కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోయాయి. ఈ సంఘటనపై పలువురు నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. క్షతగాత్రులను పలువురు పరామర్శించారు

# పాలేరులో మనమే గెలుస్తాం



## బీఆర్ఎస్ కు హ్యాట్రిక్ ఖాయం

### బీఆర్ఎస్ ప్రతినిధుల సభలో కొనియాడిన పాలేరు ఎమ్మెల్యే కందాళ

(ఖమ్మంరూరల్-విజయంన్యూస్)

పాలేరులో మరోసారి మనమే గెలుస్తున్నామని, బీఆర్ఎస్ పార్టీ అద్భుత విజయం స్వంతం చేసుకుంటుందని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో మరోసారి గెలవడం ఖాయమని, తెలుగు రాష్ట్రాల్లోనే హ్యాట్రిక్ సాధించిన మొదటి సీఎం కేసీఆర్ అవుతాడని యన తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాలో నిర్వహించిన పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభలో పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తాత మధుసూధన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజాలకో ప్రజల అవసరాల కోసం నిరంతరం కృషి చేస్తా,వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ని గెలిపించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ కి బహుమానం ఇవ్వాలి.గ్రామాల్లో సమస్యలు నాదృష్టికి తీసుకరాండి పరిష్కారం కోసం కృషి చేస్తాను.27న హైదరాబాద్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ సభను విజయవంతం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీ గాయత్రి రవి, ఎమ్మెల్సీ తాతామధుసూదన్, ఎంపీపీలు బానోతు శ్రీనివాస్ నాయక్, పద్మ, బోడా మంగిలాల్, బెల్లం ఉమా, జడ్పీటీసీలు ప్రసాద్, ఇంటూరి బేబి తదితరులు హారైయ్యారు.







# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే వ్యక్తి కెసిఆర్ ఒక్కరే..మాజీ మంత్రి తుమ్మల

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

తెలంగాణఅభివృద్ధి పథంలో నడిపే వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరేనని మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఈ తొమ్మిది సంవత్సరాల అభివృద్ధి ని ఒక్కసారి ప్రజలు చూసి..మూడోసారి బిఆర్ఎస్ పార్టీని ఆదరించి..గెలిపించాలని తుమ్మల కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో మంగళవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెడ్పీ హై స్కూల్లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ, 45 వేల కోట్లను మంజూరు చేశారని..ప్రధాన సమస్యలైన త్రాగునీరు, సాగునీరు,విద్యుత్, రహదారులను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందించారన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఏకైక వ్యక్తి కేసీఆర్ ..అని పినపాక నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం శ్రమించే వ్యక్తి రేగా కాంతారావు అని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర నుండి అనేక కోట్ల రూపాయల నిధులను తెచ్చి నియోజకవర్గ అభివృద్ధి కోసం రేగా పాటు పడ్డారని తుమ్మల అన్నారు.జాతీయ రహదారులు, ప్రాజెక్టులు,పరిశ్రమలతో అభివృద్ధి చెందుతున్న పినపాక నియోజకవర్గం మరింత అభివృద్ధి కావాలంటే మళ్ళీ రేగా కాంతారావు ను గెలిపించుకోవాలన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాల గెలిపించుకు తీరుతామన్నారు.ఏ సమయంలో ఎన్నుకలు వచ్చినా నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు.దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపే చూస్తు న్నారని..ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# చీమలపాడు బాధితులకు ప్రభుత్వం అండ

- బాధితులకు ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ
- ఎంపీ నామ సేవలకు ప్రసంశ
- గొప్ప మానవతావాది సీఎం కేసీఆర్
- చీమలపాడు ఘటన బాధితులకు ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు

(ఖమ్మం-విజయం న్యూస్)

చీమలపాడు ఘటన లో మృతుల కుటుంబాలను, తీవ్రంగా గాయపడిన వారిని ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండి ఆదుకుంటుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. చీమలపాడు ఘటనలో మృతి చెందిన అజ్మీరా మంగు, బాణోత్ రమేష్, ధరంసోత్ లక్ష్మణ్, సందీప్ కుటుంబాలకు రూ.10 లక్షలు, తీవ్రంగా గాయపడిన అయిదుగురు కుటుంబాలకు రెండున్నర లక్షలు చొప్పున మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ లో ఆర్థిక సాయం చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ చీమలపాడు ఘటన తమ కళ్ళ ముందే జరగడం వల్ల చలించిపోయామని చెప్పారు. ఘటన దురదృష్ట. కరమన్నారు.తీవ్రంగా గాయపడిన వారికి నిమ్స్ లో తాను దగ్గరుండి వైద్యం చేయించానని తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబాలను ముందుగా చెప్పినట్లు గడువు లోపే అదుకున్నారని , సీఎం కు ధన్యవాదాలు తెలిపారు. మృతి చెందిన నలుగురు కుటుంబాలకు రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున తాను సొంతంగా అందించడం జరిగిందని తెలిపారు. బాధితుల పిల్లలకు విద్య విషయంలోను ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కేసీఆర్ గొప్ప మానవతా విలువలు ఉన్న నాయకుడు కాబట్టే ఇంత తొందరగా బాధితులను అన్ని విధాలా అదుకున్నారని అన్నారు.అందరం కలిసి బాధితులకు న్యాయం చేయడం జరిగిందని తెలిపారు.మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ ఎంపీ నామ నాగేశ్వరరావు,ఎమ్మెల్యే రాములు నాయక్ చొరవతో బాధితులను సకాలంలో అదుకున్నామని చెప్పారు. ఎంపీ నామ సొంతగా కూడా బాధితులకు ఆర్థిక సాయం చేయడం తో పాటు సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. కలెక్టర్ గౌతమ్ కూడా ఎంపీ నామ నాగేశ్వరరావు సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో చీమలపాడు ఘటన మృతులు, తీవ్రంగా గాయపడిన వారి కుటుంబాలు, జిల్లా కలెక్టర్ గౌతమ్, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు,సింగరేణి ఎంపిపి శకుంతల, చీమలపాడు సర్పంచ్ కిషోర్, జేసీ,ఆర్డీవో, తదితరులు పాల్గొన్నారు

